వారంలోగా సర్టిఫికెట్లు ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఎన్జీవోస్, శిశువిహార్ సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు ఆధార్, పుట్టినతేదీ, కులం సర్టిఫికెట్లను వారం రోజుల్లోగా జారీ చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, జిల్లా సంక్షేమాధికారి, జీహెచ్ఎంసీ సీఎంఓ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, డీసీపీఓ, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, శిశువిహార్ సంరక్షణ కేంద్రంలోని 1500 పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డీఆర్ఓ వెంకటాచారి, జీహెచ్ఎంసీ సీఎంఓ డాక్టర్ పద్మజ, డీడబ్ల్యూఓ అక్కేశ్వరరావు, డీసీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్డీఓ సాయిరాం, ఎస్ఈఎం జ్యోతి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఇండిస్ వన్‌సిటీ క్లబ్ హౌస్‌లో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన, సనాతన మహతి సంయుక్త ఆధ్వర్యంలో ఎంఎన్‌జే కేన్సర్, అపోలో, మ్యాక్సివిజన్ హాస్పిటళ్ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, హౌస్ మేడ్స్, ఇతర సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 300 మంది పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు లయన్ కట్టా వెంకటరావు, సీహెచ్ హనుమంతరావు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన


న్యూ అల్లాపూర్ కాలనీలో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్లాపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): న్యూ అల్లాపూర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ సబీహ బేగం పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యత పాటించి త్వరగా పూర్తిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, మహ్మద్ ఇస్మైల్, నసీర్, మల్లికార్జున్, మహ్మద్ నూర్ ఖాన్, ఖదీర్, యోగిరాజ్, పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి


నిరుద్యోగ సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వచ్చే డీఎస్సీలో 26వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన నిరుద్యోగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్లి చూసినా ఉపాధ్యాయులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండగా, విద్యాశాఖ అధికారులు మాత్రం టీచర్ పోస్టులు తక్కువగా ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తుండడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఇంగ్లీష్, మ్యాథ్స్ టీచర్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయని పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలల్లో పీఈటీ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్, ఆటలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల శారీరకదృఢత్వాన్ని పెంపొందించాలన్నారు. 20ఏళ్లుగా ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో అవి మూసివేసే దిశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే టీచర్ పోస్టుల ను భర్తీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, ప్రొఫెసర్ మధు, లక్ష్మీనారాయణ, సి.రాజేందర్, అనంతయ్య, రవియాదవ్, నిఖిల్‌పటేల్ పాల్గొన్నారు.

దొంగలున్నారు జాగ్రత్త

- నిర్మానుష్య ప్రదేశాల్లో జరభద్రం
- అర్ధరాత్రి దోపిడీలకు పాల్పడుతున్న దొంగలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు


కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో లోధా అపార్ట్‌మెంట్స్ రోడ్డు పక్కన చెట్ల పొదలు

హైదర్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల నుంచి రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు లక్ష్యంగా కొందరు నేరస్తులు దారి దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు కూకట్‌పల్లి పరిధిలో తరుచూ జరుగుతూనే ఉన్నాయి. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ఎంత హెచ్చరించిన పట్టికీ అవగాహన లేకుండా రాకపోకలు సాగిస్తుండడంతో నేరస్తుల పాలిట వరంగా మారింది. ఈ నేరస్తులు అమాయక ప్రజలను రాత్రులు రోడ్లపై నిలువరించి బెదిరింపులకు పాల్పడుతూ నగదు బంగారం వస్తువులను కాజేస్తున్నానరు. కొన్ని సార్లు అడ్డు వచ్చిన వారిపై వస్తువులు ఇవ్వని వారిపై దాడులకు పాల్పడుతున్నారు. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయి. కొన్ని ఘటనల్లో ట్రాన్స్‌జెండర్స్ సైతం ఈవిధమైన ఘటనలకు పాల్పడుతున్నారు. రోడ్లపై నిలబడి యువతను ఆకర్షించి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి వాళ్లను బెదిరించి డబ్బులు లాక్కుంటున్నారు. దోపిడీకి గురైన కొందరు పోలీసులకు ఫిర్యాదు చేస్తుండగా మరి కొందరు పరువు పోతుందని మిన్నకుండిపోతున్నారు.

ఘటనలు జరుగుతున్న ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ నుంచి కైతలాపూర్ దారిలో రాత్రిపూట నిర్మానుష్యంగా ఉండడంతో దారి దోపిడీలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇటీవల వ్యభిచార వృత్తిలో ఉన్న ఓ మహిళను ఈ దారిలో హత్య చేశారు. పెట్రోలింగ్ వ్యవస్థ దృఢంగా లేకపోవడం, వీధి దీపాలు అంతంత మాత్రంగా ఉండడంతో చీకటి మయంగా ఉంటోంది.

- కేపీహెచ్‌బీ కాలనీ బస్‌స్టాండ్ నుంచి శాతవాహన కాలనీకి వెళ్లే దారిలో నిర్మానుషంగా ఉండడంతో గత ఏడాది ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. అదేలాగే అసాంఘిక కార్యకలాపాలకు ఈ రోడ్డు నెవలువుగా మారింది. మూడేళ్ల క్రితం ట్రాన్స్ జెండర్ల గొడవ కూడా ఈ ప్రాంతంలో జరిగి ఒకరిని హత్య చేశారు. ఇలాంటి రహదారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చీకటి పడితే ఈ దారుల నుంచి ప్రయాణం చేయకపోవడమే మేలని పలువురు చెబుతున్నారు.
- కేపీహెచ్‌బీ రోడ్డునెంబర్-1 నుంచి 5వ ఫేజ్ మీదుగా లోధా అపార్ట్‌మెంట్స్‌కు వెళ్లే రోడ్డులో ఇటీవల ఓ ద్విచక్ర వాహనదారుడిని బెదిరించి నలుగురు యువకులు సెల్‌ఫోన్ లాక్కున్నారు. ఇదే వ్యక్తులు అదే రోజు మరో వ్యక్తి నుంచి కూడా సెల్‌ఫోన్ లాక్కెళ్లారు.

నిఘా ఏర్పాటు చేస్తున్నాం



కూకట్‌పల్లి ఏసీపీ జోన్ పరిధిలో ఇప్పటికే పలు నిర్మానుష్య ప్రాంతాలను గుర్తించాం. రెండు రోజుల క్రితం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాన్స్‌జెండర్స్‌ను అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాం. లోధా రోడ్డులోని ఉదాసీన్ మఠం వారికి నోటీసులు ఇచ్చి వారు ప్రహరీ నిర్మించుకునేలా సూచనలు ఇస్తాం. అదేవిధంగా గుర్తించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేస్తున్నాం. ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండి జన సంచారం ఉండే చోట పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచేలా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాం.

- కె.శ్రీనివాసరావు, ఏసీపీ, కూకట్‌పల్లి

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.41, వంకాయ రూ.33, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.33, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.31, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.52, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.37, చిక్కుడు కాయ రూ.53, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.45, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.36, కీర రూ.19, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.55, ఉల్లిపొరక రూ.54, ఉల్లిగడ్డ రూ.54, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.65, లోబా రూ.35, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జ్యోతిరావుపూలేకు నివాళి


హెచ్ఏఎల్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హెచ్ఏఎల్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు


బాలానగర్‌లో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ ప్రోగ్రెసీవ్ యూత్ ఫెడరేషన్ నాయకులు

బాలానగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా టౌన్‌షిప్‌లోని ఆయన విగ్రహానికి బాలానగర్ హెచ్ఏఎల్ కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం హెచ్ఆర్ సూర్యకుమార్ రౌట్ ముఖ్య అతిథిగా హాజరై పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఏఎల్ చీఫ్‌మేనేజర్ ప్రహ్లాద్ సత్యనారాయణ, ఓబీసీ లైజన్ ఆఫీసర్ శ్రీహరి, ఓబీసీ రాష్ట్ర నాయకుడు జయేందర్‌గౌడ్, గుర్తింపు పొందిన కార్మిక యూనియన్ గౌరవ అధ్యక్షుడు విజయ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నునాగరాజు, ఓబీసీ అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు కిషన్ నాయక్, కార్మిక నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రోగ్రెసీవ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

తెలంగాణ ప్రోగ్రెసీవ్ యూత్ ఫెడరేషన్ సభ్యులు మహాత్మా జ్యోతి రావుపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో టీపీవైఎఫ్ ముఖ్య సలహాదారుడు జగన్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నగేష్‌సతీష్‌కుమార్, జనరల్ సెక్రటరీ మట్టి ప్రసన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింగ్‌రావు, జిల్లా అధ్యక్షుడు అభిలాష్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు వడ్ల విక్రమ్, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, నర్సింహ, దివాకర్, చందూ, రవి, తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, అటుమూరు మోహన్, పోలెబోయిన శ్రీనివాస్, శంకర్‌రావు, గంటా నవీన్, గోపి, పులగం సుబ్బు, గాలి అనిత, లక్ష్మి

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి)

నూతన పద్ధతులతోనే సవాళ్లను ఎదుర్కోవచ్చు



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులు, వనరుల కొరత, పర్యావరణ కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రసాయన శాస్త్రంలో నూతన పద్ధతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి విద్యార్థులకు, ఆచార్యులకు, సైంటిస్టులకు పిలుపునిచ్చారు. వర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ రమాదేవి శనివారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా.. గురువారం 'రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ కెమికల్ సైన్సెస్' అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సును ప్రారంభించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు సుస్థిరత కోసం కొత్త ఆవిష్కరణలను పరిచయం చేసి సమాజానికి తమ తోడ్పాటును అందించాలన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... ప్రొఫెసర్ రమాదేవి అంకిత భావంతో పనిచేస్తూ ఆచార్యులందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ రమేష్ లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ.. విద్యా రంగంలో నూతనత్వానికి సుస్థిరమైన చర్యలు అవసరమని, ఈ సదస్సు సమిష్టి సహకారానికి దోహదపడుతుందన్నారు. అనంతరం ప్రొఫెసర్ రమాదేవిని వర్సిటీ అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి విద్యావతి, అటానమస్ కాలేజెస్ విభాగం డైరెక్టర్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనాలు


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో నిర్వహించిన వనమహోత్సవంలో ఉద్యోగులతో డీఆర్ఎం కవిత, డిపో డీఎం హరి,

ఫతేనగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వనభోజనాలు వ్యక్తుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం శ్రీహరి అన్నారు. గురువారం డిపోలో ఏర్పాటు చేసిన కార్తీక మనభోజన మహోత్సవంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు ఆడిపాడి సందడి చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డీఆర్ఎం కవిత రూపాల, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వరీ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి


జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకుల నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలోని రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ ఇలంబరిదిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు కనీసం రూ.35 వేలకు పెంచాలని, ఎస్ఎఫ్ఏ, ఈఎఫ్ఏలకు మొబైల్‌ఫోన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. నెల రోజుల్లో డిమాండ్లు పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. నాయకులు వెంకటేష్, దేవదాస్, మల్లేషం, భూషణం, రాము, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌ను సందర్శించిన ఆరోగ్యశ్రీ సీఈవో

హైదరాబాద్ సిటీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో శివశంకర్ గురువారం నిమ్స్‌ను సందర్శించారు. మెడికల్ అంకాలజీ, నెఫ్రాలజీ వార్డులో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. నిమ్స్ డయాలసిస్ వీడియో మానిటరింగ్ యూనిట్ ద్వారా జిల్లా యూనిట్లలోని డయాలసిస్ రోగులను కలిసి మాట్లాడారు. నిమ్స్ కోఆర్డినేటర్ మహేష్ బాబు చికిత్స ప్రోటోకాల్‌ల గురించి, రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా అడ్మిషన్లు, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్, జేఈవో ఎంపానెల్‌మెంట్ డాక్టర్ నరేష్, జీఎం ఫీల్డ్ ఆపరేషన్స్ డాక్టర్ రాంబాబుతో పాటు జిల్లా మేనేజర్ పాల్గొన్నారు.

1న ఉచిత వైద్య శిబిరం

అల్లాపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్‌లో డిసెంబర్ 1వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రామారావు నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు జరిగే శిబిరంలో కొలెస్ట్రాల్ పరీక్ష, రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, డెంటల్ కన్సల్టేషన్, కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వెంకటయ్య తెలిపారు.

'దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కార్పొరేటర్లు మందడి శ్రీనివాస రావు, పగుడాల శిరీషబాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం, అనంతరం దీక్షా దివస్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం 9గంటలకు కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, మూసాపేట్ డివిజన్ల నుంచి బయలు దేరేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.


ఓయూ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఓయూ టెక్నాలజీ కాలేజీలో సమస్యలను పరిష్కరించాలి

- ఓయూ పరిపాలన భవనం ముందు ఏబీవీపీ ధర్నా

తార్నాక, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఓయూ టెక్నాలజీ కాలేజీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. గురువారం ఓయూ పరిపాలన భవనం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెమిస్టర్ పరీక్షలు జరిగి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పరీక్షా ఫలితాలను విడుదల చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థినులకు హాస్టల్ భవనం ఒకచోట, భోజన వసతి మరో చోట ఉండటం వల్ల కిలోమీటరు దూరం నడిచి భోజనం చేయవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు పృథ్వీతేజ, సుమన్ శంకర్, హరిప్రసాద్, రాజు, శివశంకర్, శేఖర్, మహేష్, స్వాతి, పల్లవి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం

కూకట్‌పల్లి జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి పరిధిలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమున్నా సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లను నేరుగా లేదా ఫోన్‌లో కూడా సంప్రదించొచ్చు.

● అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి	- 9989991064
● సబ్ డివిజన్-కూకట్‌పల్లి డీజీఎం తమ్మినేని నాగప్రియ	- 9989996001
● కూకట్‌పల్లి మేనేజర్ మహ్మద్ అమీరుద్దీన్	- 9989991117
● భాగ్యనగర్ మేనేజర్ సీహెచ్ ప్రశాంతి	- 9154866649
● వివేకానందనగర్ మేనేజర్ ఆర్.ప్రియాంక	- 9154866653
● యల్లమ్మబండ మేనేజర్ కె.జాన్సీ	- 9154866654
● సబ్ డివిజన్.. భరత్‌నగర్ డీజీఎం దువ్వూరి శిరీష	- 7337349723
● మూసాపేట్ మేనేజర్ ఎస్.సలోమి	- 7331185774
● భరత్‌నగర్ మేనేజర్ దువ్వూరి శిరీష	- 7337349723
● మోతీనగర్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	- 9154866652
● గాయత్రినగర్ మేనేజర్ పొరాస అన్వేత్ కుమార్	- 8790011922
● సబ్ డివిజన్.. కేపీహెచ్‌బీ డీజీఎం ఎండీ షంషీర్	- 9989992496
● బాలానగర్ మేనేజర్ రౌత్ అనిల్ కుమార్	- 9154866650
● కేపీహెచ్‌బీ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి	- 9154297408
● బాలాజీనగర్ మేనేజర్ ఎం.వైష్ణవి	- 9154866651
● హస్మత్‌పేట్ మేనేజర్ టి.తేజస్వి	- 9154297401

బస్తీ దవాఖానాల సమాచారం

బాలానగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం డివిజన్లలోని బస్తీ దవాఖానాలు, విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు.

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ (114)

4వ ఫేజ్ కమ్యూనిటీ హాల్, డా. వై.లతాదేవి	- 9908282593
3వ ఫేజ్ మహిళామండలి బిల్డింగ్, డా.షేక్ నస్రీన్ సాహిబా	- 9121665797

కైత్లాపూర్ బాలాజీనగర్ డివిజన్ (115)

డా. కిరణ్	-9000475919

అల్లాపూర్ డివిజన్ (116)

రాజీవ్‌గాంధీనగర్, డా. కాగిత హరీష	- 9908016647
రాజీవ్‌గాంధీనగర్, ఆర్‌కే సొసైటీ, డా.కిరణ్ చేతుల	- 7032797471

మూసాపేట్ డివిజన్ (117)

పాండురంగానగర్, డా. హజీమాబేగం	- 9989149531

ఫతేనగర్ డివిజన్ (118)

జింకల వాడ కమ్యూనిటీహాల్, డా. సునీల్	- 9494970325
ఇందిరాగాంధీపురం కమ్యూనిటీహాల్, డా. వాసవీ	- 7207563661

ఓల్డ్‌బోయినపల్లి డివిజన్ (119)

శాంతినికేతన్ కాలనీ, డా. ఎన్. మణిరామ్ దీప్తి, డా.	- 9640296406

బాలానగర్ డివిజన్ (120)

దిల్‌కుష్‌నగర్, కమ్యూనిటీహాల్, డా. ప్రాచీ చౌహాన్	- 9100350055
బాలానగర్ ఫిరోజ్‌గూడా వార్డుఆఫీస్, డా. ఉత్తేజ్	- 9392079500

కూకట్‌పల్లి డివిజన్ (121)

బాగ్ అమీర్ కమ్యూనిటీహాలు, డా. డేవిడ్ రిచర్డ్	- 9701916862


హైదర్‌నగర్ డివిజన్ (123)

మహిళా మండలి బిల్డింగ్, డా. దివ్య	- 8885647659

మ్యాన్‌హోళ్లను మూసేస్తూ..

- ఇష్టారీతిలో తారుమిక్చర్ పోస్తున్న కాంట్రాక్టర్లు
- చేష్టలుడిగి చూస్తున్న అధికారులు


రవీంద్రభారతి స్కూల్ ఎదుట మ్యాన్‌హోల్స్ కనిపించకుండా వేసిన మిక్స్‌డ్ కంకర


ఎంఐజీ గృహాల లైన్‌లో మ్యాన్‌హోల్ వద్ద ప్యాచ్ వర్క్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్యాచ్ వర్క్‌ల పేరుతో నిధులు కొల్లగొడుతున్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఐఆర్‌టీ (ఇన్‌స్టెంట్ రిపేర్ టీమ్) పనితీరు చూస్తే ఇట్టే అవగతం చేసుకోవచ్చు. టెంపుల్ బస్టాపు సమీపంలోని సీతాంబ హోటల్ నుంచి భాష్యం స్కూల్ వరకు అక్కడక్కడ ప్యాచ్ వర్క్ పేరుతో గుంతలు పూడ్చారు. పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు అటువైపు చూడకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ మిక్స్‌డ్ కంకర పోశారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ కనిపించకుండా పోయాయి. కొన్నిచోట్ల దిబ్బలు దిబ్బలుగా పోసేసి చేతులు దులుపుకొన్నారు. డ్రైనేజీ పొంగిపొర్లడం సర్వసాధారణమైందనే చెప్పొచ్చు. దీంతో తరచుగా మ్యాన్‌హోల్స్ మూతలు తీసి చెత్తాచెదారం, మట్టి తీయడం నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ. తాజాగా ఇంజనీరింగ్ విభాగం పరిధిలోని ఐఆర్‌టీ చేసిన పనికి భవిష్యత్తులో ఇబ్బందులు పడేది ముందుగా ప్రజలు. అయితే దాన్ని క్లియర్ చేయాల్సింది జలమండలి విభాగం. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో అవసరం ఉన్నచోట కాకుండా ఎక్కడో ఒక చోట పోసేసి చేతులు దులుపుకుంటున్నారనడానికి రవీంద్రభారతి స్కూల్ వద్ద మ్యాన్‌హోల్స్ మూసేయడమే అని చెప్పొచ్చు.

కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లతో..
పొంచివున్న ఉన్న ప్రమాదం

పట్టించుకోని అధికారులు



హెచ్ఏఎల్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు అల్లుకుపోయిన చెట్టు కొమ్మలు

గాజులరామారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లోని ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో మూగజీవులు విద్యుత్ షాక్‌కు గురై, ప్రాణాలు విడుస్తున్నాయి. మల్లారెడ్డినగర్ ఫేజ్-1, చెన్నకేశవనగర్, హెచ్ఏఎల్ కాలనీ, దేవేందర్‌నగర్‌లోని పలు బస్తీల్లో, ప్రకాశంపంతులునగర్ ఇలా ఎక్కడ చూసినా కంచెలేని ట్రాన్స్ ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. ఈమధ్య చెన్నకేశవనగర్‌లో రెండు మేకలు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేతకు వెళ్లి, షాక్‌కు గురై మరణించాయి.

అలాగే మహదేవపురం చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వైర్ల నుంచి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో అక్కడ ఉన్న ఆవులు విద్యుత్ షాక్‌కు గురయ్యాయి. మహదేవపురం కాలనీవాసులు ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలను ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక నెల కరెంట్ బిల్లు కట్టడం ఆలస్యమైతే విద్యుత్ సిబ్బంది విద్యుత్‌ను నిలిపి వేస్తారు. కానీ, ప్రజల ప్రాణాలను కాపాడటంతో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కంచె లేని ట్రాన్స్ ఫార్మర్లుకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



ద్వారకానగర్‌లో మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



సర్వే సమాచారం ఆన్‌లైన్‌లో నమోదుచేస్తున్న సిబ్బంది

మున్సిపల్ పరిధిలో 12వేల 135 ఇళ్ల సర్వే పూర్తి

● కమిషనర్ శ్రీహరి

పేట్‌బషీరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సమగ్రసర్వే కొంపల్లి మున్సిపాలిటీలో పూర్తవడంతో గత రెండురోజుల నుంచి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

మొత్తం మున్సిపల్ పరిధిలో 12వేల 135 ఇళ్లను సర్వే చేశారు. ఆన్‌లైన్‌లో ఈ అప్లికేషన్లను నమోదు చేసేందుకు 45మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 32 వందల దరఖాస్తులను నమోదు చేసినట్లు కమిషనర్ శ్రీహరి తెలిపారు.

సర్వే సమయంలో ఎవరైనా ఇళ్ల దగ్గర లేకపోయినా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను తెలియజేయాలని సూచించారు. కార్యాలయానికి రాలేనివారు తమ వివరాలు తెలియజేస్తే సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.

సూరారం డివిజన్‌లో
పడకేసిన పారిశుధ్యం

● పట్టించుకోని అధికారులు
● దోమల స్వైరవిహారం
● ప్రబలుతున్న వ్యాధులు
● ఆస్పత్రుల పాలవుతున్న ప్రజలు



హెచ్ఏఎల్‌కాలనీలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): శానిటేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పలు కాలనీలు, బస్తీల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. నగర పరిశుభ్రతే ముఖ్యంగా స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నా కిందిస్థాయి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పలు ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేస్తుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని సూరారం, గాజులరామారం డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సకాలంలో చెత్తను తొలగించకపోవడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడి, ఆసుపత్రుల పాలవుతున్నారు.

ఖాళీ ప్రదేశాల్లో చెత్త డంపింగ్

కాలనీలు, బస్తీల్లో ఎక్కడ ఖాళీస్థలం కనిపిస్తే అక్కడే స్థానికులు చెత్తను వేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది ప్రధాన రహదారుల్లో మాత్రమే చెత్తను తొలగిస్తున్నారు, కానీ ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. చెత్తను తరలించే ఆటోలు కాలనీల్లోకి వస్తున్నా నెలకు రూ.100, 150 చెల్లించాలన్న ఆలోచనతో ఇంటిపక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో వేయడం పరిపాటిగా మారింది. చెత్తను ఆటోల్లో వేసే విధంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యంగా చైతన్యం రావాలని పలువురు అంటున్నారు.

పేరుకుపోతున్న చెత్త

షాపూర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పక్కనే పారిశుధ్య సిబ్బంది చెత్తను డంపింగ్ చేయడం, కొన్ని రోజులు అక్కడే ఉంచి తరలించడం చేస్తున్నారు. దీంతో చెత్తపై ఈగలు, దోమలు స్వైరవిహారం చేయడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే షాపూర్‌నగర్ రైతుబజార్ దగ్గర వ్యాపారులు అమ్మకాలు జరపగా మిగిలిపోయిన వ్యర్థాలను అక్కడే పడవేస్తున్నారు. మార్కెట్ రోడ్‌లోని సీఎంఆర్ కిడ్స్ స్కూల్ ఎదురుగా రోడ్డుపక్కనే చెత్తవేయడంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి స్వచ్ఛ హైదరాబాద్ నిర్మాణానికి సహకరించాలని పలువురు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే చెత్త

సకాలంలో తొలగించాలి



కాలనీలు/బస్తీల్లో పేరుకుపోయిన చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల పాలవుతున్నారు. అధికారులు, సిబ్బంది సకాలంలో చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టాలి. ప్రజలకు ఈ విషయంపై పారిశుధ్య అధికారులు అవగాహన కల్పించాలి.

- దయాకరచారి, ఆదర్శనగర్

నిర్వహణ లోపం



ఖాళీ ప్రదేశాలు, ప్రధాన కూడళ్లలో పేరుకుపోతున్న చెత్తను సకాలంలో తొలగించాలి. స్వచ్ఛ హైదరాబాద్‌ను నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. చెత్తను తరలించే ఆటోల్లోనే వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలి.

- సునీత, సంజయ్‌గాంధీనగర్

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు



జేసీబీతో ఆక్రమణలను తొలగిస్తున్న పోలీసులు



టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి

పేట్‌బషీరాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రా చౌరస్తా వరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను జీహెచ్ఎంసీ, ఆల్వాల్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు గురువారం తొలగించారు. ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో పాదాచారులు నడవలేని పరిస్థితి నెలకొంది.

దీంతో రహదారిలో నడుస్తున్న వృద్ధులు, చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫుట్‌పాత్ ఆక్రమణలను అధికారులు తొలగించారు. ఈ ఫుట్‌పాత్‌లు తొలగిస్తున్న సమయంలో కొంతమంది అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అయినా అధికారులు ఫుట్‌పాత్‌పై డబ్బాలను, ఫ్రూట్స్ దుకాణాలను తొలగించారు. కూల్చివేతల్లో ట్రాఫిక్ సీఐ నాగరాజు, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

ఆక్రమణలు తొలగించిన మరుసటిరోజే ఫుట్‌పాత్‌పై యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఫిర్యాదు చేసినపుడు తూతూమంత్రంగా కూల్చివేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపడంలేదని పాదాచారులు, స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలకు తోడు హెపీ పెట్రోల్‌బంక్‌కు వచ్చే కార్లు, ఆటోలు రహదారిపై గంటల తరబడి నిలపడం వల్ల ట్రాఫిక్‌జామ్ అవుతోందన్నారు. అధికారులు ఇప్పటికైనా ఫుట్‌పాత్ ఆక్రమణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాదాచారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వాజపేయినగర్‌లో చెత్త సమస్యను పరిష్కరించాలి



ప్రభుత్వ పాఠశాల వద్ద చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజపేయినగర్‌లో పారిశుధ్య సమస్య అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోతుండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా చర్చి, ప్రభుత్వ పాఠశాల, గోపయ్య వీధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ చెత్త వల్ల దోమలు వ్యాపించి అనారోగ్యాల పాలవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్ముడు పూలే

షాపూర్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని సూరారం డివిజన్‌లోని షాపూర్‌నగర్ సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దేవదానం, పసుల అంజయ్య, శ్రీనివాస్, గోపాల్, సిద్ధు, వజీర్ షఫీ, జావేద్‌లు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్సీ



అయప్ప పూజకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డిపో చంపల్లిలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి ముదిరాజ్ కుమారుడు మదుసూదన్ నిర్వహించిన శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు జిన్నారం వెంకటేష్, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, నాయకులు మైసిగారి శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, విష్ణు యాదవ్, శ్రీధర్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, సంగోళ్ల రమేష్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న మదన్ గౌడ్ తదితరులు

మృతుడి కుటుంబానికి నష్టపరిహారం అందజేత

షాపూర్‌నగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల పారిశ్రామికవాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ నెల 20న జరిగిన ప్రమాదంలో బలరాం అనే కార్మికుడు మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులు నష్టపరిహారం నిమిత్తం షాపూర్‌నగర్‌లోని శ్రమశక్తి అవార్డు గ్రహీత, కార్మిక నాయకులు మదన్‌గౌడ్‌ను సంప్రదించారు. ఆయన పరిశ్రమ నిర్వాహకులతో చర్చించి కుటుంబ సభ్యులకు గురువారం రూ.45 లక్షలను ఇప్పించడంతో పాటు ఆస్పత్రి ఖర్చులు, అంత్యక్రియలకు రూ.1 లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మదన్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సుబాశ్, రాంబాబు, సుమిత్, ఇతర కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు, భవన యజమాని

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

పేట్‌బషీరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దూలపల్లిలో బుధవారం భవన నిర్మాణ సామగ్రి పడి కొల్లి తవిటి నాయుడు (40)చనిపోయిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ లేబర్ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, నరేందర్, నాగరాజు యాదవులు, సహస్ర ఓమ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యాజమాన్యంతో చర్చించి, మృతుడి కుటుంబానికి రూ. 13 లక్షలు అందించేలా ఒప్పందం కుదిర్చారు. ఖర్చుల నిమిత్తం నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

నూతన పద్ధతులతోనే సవాళ్లను ఎదుర్కోగలం

● రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులు, వనరుల కొరత, పర్యావరణ కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రసాయన శాస్త్రంలో నూతన పద్ధతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి విద్యార్థులకు, ఆచార్యులకు, సైంటిస్టులకు పిలుపునిచ్చారు. వర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పని చేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ రమాదేవి శనివారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా.. 'రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ కెమికల్ సైన్సెస్" అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు సుస్థిరత కోసం కొత్త ఆవిష్కరణలను పరిచయం చేసి సమాజానికి తమ తోడ్పాటును అందించాలన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ప్రొఫెసర్ రమాదేవి అంకిత భావంతో పనిచేస్తూ ఆచార్యులందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ రమేష్ లక్ష్మి నారాయణ, మాట్లాడుతూ, విద్యారంగంలో నూతనత్వానికి సుస్థిరమైన చర్యలు అవసరమని, ఈ సదస్సు సమిష్టి సహకారానికి దోహదపడుతుందన్నారు. అనంతరం ప్రొఫెసర్ రమాదేవిని వర్సిటీ అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి విద్యావతి, అటానమస్ కాలేజెస్ విభాగం డైరెక్టర్ రవీంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

పిల్లలకు వారంలోగా సర్టిఫికెట్లు ఇవ్వాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఎన్జీవోస్, శిశు విహార్ సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు ఆధార్, పుట్టినతేదీ, కులం సర్టిఫికెట్లను వారం రోజుల్లోగా జారీ చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, జిల్లా సంక్షేమాధికారి, జీహెచ్ఎంసీ సీఎంఓ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, డీసీపీఓ, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, శిశువిహార్ సంరక్షణ కేంద్రంలోని 1500 పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డీఆర్‌ఓ వెంకటాచారి, జీహెచ్ఎంసీ సీఎంఓ డాక్టర్ పద్మజ, డీడబ్ల్యూఓ అక్కేశ్వరరావు, డీసీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్డీఓ సాయిరాం, ఎస్ఈఎం జ్యోతి పాల్గొన్నారు.

అరోర్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

● ప్రమాదంలో సురక్షితంగా బయట పడ్డ కార్మికులు



మంటలు ఆర్పివేసిన అనంతరం దెబ్బతిన్న పరిశ్రమ బ్లాక్

జిన్నారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోర్ పరిశ్రమలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తెల్లవారు జామున 4:30 ప్రాంతంలో పరిశ్రమ 2బీ బ్లాక్‌లో విద్యుత్ మోటారు వద్ద చెలరేగిన మంటలు కెమికల్ రియాక్టర్లకు అంటుకొని భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. నైట్‌డ్యూటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అప్రమత్తమై మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. రసాయనాల ధాటికి అగ్నికీలలు భారీ ఎత్తున ఎగిసి పడటంతో స్థానిక హెటిరో పరిశ్రమకు చెందిన ఫైరింజన్‌తోపాటు జీడిమెట్ల నుంచి మరో ఫైరింజన్ ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశాయి. రెండు గంటల పాటు ఫైర్ సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణమని భావిస్తుండగా.. ప్రమాదంలో కార్మికులు ఎవరికి గాయాలు కాలేదు. ఆస్తినష్టం భారీగానే జరిగిందని తెలుస్తుంది. ఘటన స్థలానికి బొల్లారం సీఐ రవీందర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు చేరుకొని ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు.

నిమ్స్‌ను సందర్శించిన ఆరోగ్య శ్రీ సీఈవో

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో శివశంకర్ గురువారం నిమ్స్‌ను సందర్శించారు. మెడికల్ ఆంకాలజీ, నెఫ్రాలజీ వార్డులో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో ఆయ న మాట్లాడారు. నిమ్స్ డయాలసిస్ వీడియో మానిటరింగ్ యూనిట్ ద్వారా జిల్లా యూనిట్లలోని డయాలసిస్ రోగులను కలిసి మాట్లాడారు. నిమ్స్ కోఆర్డినేటర్ మహేష్‌బాబు చికిత్స ప్రోటోకాల్‌ల గురించి, రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా అడ్మిషన్లు, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్, జేఈవో ఎంపానెల్‌మెంట్ డాక్టర్ నరేష్, జీఎం ఫీల్డ్ ఆపరేషన్స్ డాక్టర్ రాంబాబుతో పాటు జిల్లా మేనేజర్ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలోని రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

అనంతరం కమిషనర్ ఇలంబరిదిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు కనీసం రూ.35 వేలకు పెంచాలని, ఎస్ఎఫ్ఏ, ఈఎఫ్ఏలకు మొబైల్‌ఫోన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.



ఎగ్జిబిషన్‌లో ప్రసంగిస్తున్న విజయకుమార్

ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

జీడిమెట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఐదవ జేఐఏ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గురువారం జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ టీనిర్మాలా జగ్గారెడ్డి, జాయింట్ డైరెక్టర్, హెచ్ఓడీ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఎస్. విజయకుమార్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సాయికిషోర్, దుర్గయ్యగౌడ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఎగ్జిబిషన్‌లో పారిశ్రామికవేత్తలు, సభ్యులు పాల్గొన్నారు.



పిల్లలకు నగదును అందజేస్తున్న హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులు

ఆర్థిక సహాయం అందజేసిన కాలనీవాసులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన సావిత్రి కుటుంబానికి కాలనీ అసోసియేషన్, కొంతమంది సభ్యులు కలిసి రూ.41వేల 5వందలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సావిత్రి గత 15 సంవత్సరాలుగా సుచిత్రా, కుత్బుల్లాపూర్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ ప్రాంతాల్లో ఇళ్లల్లో పని చేసుకుంటూ నలుగురు ఆడ పిల్లలతో జీవించేదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి రాములు, రామకృష్ణ, రాజేశ్వర రావు, నాగిరెడ్డి, అశోక్, సుధాకర్, ఆచార్యులు, సత్యనారాయణ, శ్రీనివాస గుప్త, శంకరయ్య, మరికొంతమంది ఉన్నారు.

నేడు జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

నిజాంపేట్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా జట్టును శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిక చేస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన దలచిన మహిళా కబడ్డీ క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకొని బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీకి హాజరుకావాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్‌ముదిరాజ్ తెలియజేశారు.వివరాలకు7396749998 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు. ఎంపికైన జిల్లా మహిళా జట్టు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో వచ్చే నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళా అంతర్ జిల్లా కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలో జిల్లా మహిళా జట్టు పాల్గొంటుందని తెలిపారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

నూతన పద్ధతులతోనే సవాళ్లను ఎదుర్కోగలం

● రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులు, వనరుల కొరత, పర్యావరణ కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రసాయన శాస్త్రంలో నూతన పద్ధతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి విద్యార్థులకు, ఆచార్యులకు, సైంటిస్టులకు పిలుపునిచ్చారు. వర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ రమాదేవి శనివారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా.. 'రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ కెమికల్ సైన్సెస్' అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు సుస్థిరత కోసం కొత్త ఆవిష్కరణలను పరిచయం చేసి సమాజానికి తమ తోడ్పాటును అందించాలన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ప్రొఫెసర్ రమాదేవి అంకిత భావంతో పనిచేస్తూ ఆచార్యులందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ రమేష్ లక్ష్మీ నారాయణ, మాట్లాడుతూ విద్యారంగంలో నూతనత్వానికి సుస్థిరమైన చర్యలు అవసరమని, ఈ సదస్సు సమష్టి సహకారానికి దోహదపడుతుందన్నారు. అనంతరం ప్రొఫెసర్ రమాదేవిని వర్సిటీ అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి విద్యావతి, అటానమస్ కాలేజెస్ విభాగం డైరెక్టర్ రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వారంలోగా సర్టిఫికెట్లు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఎన్జీవోస్, శిశువిహార్ సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు ఆధార్, పుట్టినతేదీ, కులం సర్టిఫికెట్లను వారం రోజుల్లోగా జారీ చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, జిల్లా సంక్షేమాధికారి, జీహెచ్ఎంసీ సీఎంఓ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, డీసీపీఓ, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, శిశువిహార్ సంరక్షణ కేంద్రంలోని 1500 పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డీఆర్ఓ వెంకటాచారి, జీహెచ్ఎంసీ సీఎంఓ డాక్టర్ పద్మజ, డీడబ్ల్యూఓ అక్కేశ్వరరావు, డీసీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్డీఓ సాయిరాం, ఎస్ఈఎం జ్యోతి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



డ్రైనేజీ సమస్యపై అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మియాపూర్ గ్రామంలో డ్రైనేజీ సమస్యను హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ డీజీఎం వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మియాపూర్ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత, వర్క్ఇన్‌స్పెక్టర్ లింగయ్య, నాయకులు మహేందర్ ముదిరాజు, రామచంద్రగౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయిగౌడ్, సతీష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

సందడిగా శాంటా మారియా ఫెస్టివల్

గచ్చిబౌలి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలోని శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో శాంటా మారియా ఫెస్టివల్ ఆఫ్ అమేజింగ్ లెర్నింగ్ నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌లో నగరంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫెస్టివల్‌లో చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వర్క్‌షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఆడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమా సంజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిమ్స్‌ను సందర్శించిన ఆరోగ్య శ్రీ సీఈవో

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో శివశంకర్ గురువారం నిమ్స్‌ను సందర్శించారు. మెడికల్ అంకాలజీ, నెఫ్రాలజీ వార్డులో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. నిమ్స్ డయాలసిస్ వీడియో మానిటరింగ్ యూనిట్ ద్వారా జిల్లా యూనిట్లలోని డయాలసిస్ రోగులను కలిసి మాట్లాడారు. నిమ్స్ కోఆర్డినేటర్ మహేష్‌బాబు చికిత్స ప్రోటోకాల్‌ల గురించి, రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా అడ్మిషన్లు, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్, జేఈవో ఎంపానెల్‌మెంట్ డాక్టర్ నరేష్, జీఎం ఫీల్డ్ ఆపరేషన్స్ డాక్టర్ రాంబాబుతో పాటు జిల్లా మేనేజర్ పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకుల నిరసన

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలోని రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ ఇలంబరిదిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు కనీసం రూ.35 వేలకు పెంచాలని, ఎస్ఎఫ్ఏ, ఈఎఫ్ఏలకు మొబైల్‌ఫోన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. నెల రోజుల్లో డిమాండ్లు పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. నాయకులు వెంకటేష్, దేవదాస్, మల్లేషం, భూషణం, రాము, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మంజీరా రోడ్డు పనులు పూర్తయ్యేదెప్పుడో?



రోడ్డును తవ్వి పక్కన పోసిన మట్టికుప్పలు

● నత్తనడకన రోడ్డు నిర్మాణ పనులు
● రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



పైప్‌లైన్, నూతన రోడ్డు నిర్మాణం కోసం తవ్వడంతో..



చందానగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మంజీరా రోడ్డులో నూతన తాగునీటి పైపులైన్ల పనులు చేపట్టి ఇటీవల పూర్తిచేశారు. పైపులైన్ల నిర్మాణం కోసం తవ్వకాలతో రోడ్డంతా గుంతల మయంగా మారింది. దీంతో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక నిధులు రూ.4కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు అక్టోబరు 5న శంకుస్థాపన చేశారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం కోసం రోడ్డును తవ్వి పక్కన మట్టికుప్పలు వేయడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మంజీరా రోడ్డు కొంతమేర తవ్వారు. రోడ్డుకు అడ్డంగా మట్టిపోసి వదిలేశారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు నిర్మాణ పనులు నత్తనడకను తలపిస్తుండటంతో ఈ రహదారిలో ప్రయాణించే వారి ఇబ్బందులు వర్ణనాతీతం. హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి చందానగర్ ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్ వరకు ఓ వైపు పూర్తిగా గుంతలు మరోవైపు రోడ్డులో వారాంతపు సంతతో వాహనాలు కదలకపోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అధ్వాన్నంగా మంజీరా రోడ్డు

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

● నల్లగండ్లలో ఎస్‌టీపీ, థీమ్‌పార్కు పరిశీలన



నల్లగండ్లలో కాలనీ వాసులతో మాట్లాడుతున్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడాకాలనీలో 10.0ఎంఎల్‌డీ సామర్థ్యంతో రూ.28 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే ఎస్‌టీపీ నిర్మాణ పనులను, నల్లగండ్ల హుడాకాలనీ థీమ్ పార్కులను, నవోదయ కాలనీ డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నల్లగండ్ల హుడా కాలనీ వద్ద 10ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఏర్పాటు చేయబోయే ఎస్‌టీపీని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేస్తామని తెలిపారు. థీమ్‌పార్కు పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నవోదయ కాలనీలో డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ విశాలాక్షి, ఏఈ రషీద్, జలమండలి మేనేజర్ అభిషేక్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, నాయకులు సత్యనారాయణరావు, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాదమ్మకుంట చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

మియాపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని కాదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను గురువారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో మురుగునీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యూజీడీ పైపులైను పనులు చేపట్టారని తెలిపారు. పైప్‌లైన్ పనులు పను సరిగా చేయకపోవడంతో ఔట్‌లెట్‌లలో నీరు సక్రమంగా పోవడం లేదని ఇరిగేషన్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ఔట్‌లెట్‌ను సరిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాదమ్మకుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్యంలో చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ప్రతాప్, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్‌బొట్ల, చైతన్య, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేకుండా సీసీరోడ్ల నిర్మాణం

● అధికారుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి

హైదర్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో సీసీరోడ్ల నిర్మాణలపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ క్వాలిటీ విభాగం అధికారులతో వివేకానందనగర్‌లో తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టిన సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో 6నెలల్లోనే రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరిగే సమయంలో తనిఖీ చేయాల్సిన అధికారులు ఏం చేశారని ప్రశ్నించారు. నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని, వారికి తిరిగి పనులు ఇవ్వొద్దని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు బాధ్యత యుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ ఇందిరాబాయ్, డీఈలు వినయ్‌దత్, రమేష్ పాల్గొన్నారు.

26వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

● ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వచ్చే డీఎస్సీలో 26వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన నిరుద్యోగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్లి చూసినా ఉపాధ్యాయులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండగా, విద్యాశాఖ అధికారులు మాత్రం టీచర్ పోస్టులు తక్కువగా ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తుండడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఇంగ్లీష్, మ్యాథ్స్ టీచర్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయని పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలల్లో పీఈటీ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. 20 ఏళ్లుగా ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం మూలంగా అవి మూసివేసే దిశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, ప్రొఫెసర్ మధు, లక్ష్మీనారాయణ, సి.రాజేందర్, అనంతయ్య, రవియాదవ్, నిఖిల్‌పటేల్ పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

ఖైల్‌కాలనీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): దేశంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని బెల్ పీఈ అండ్ ఎస్‌డీ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వె.శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం బీహెచ్ఈఎల్ కాలనీలోని ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద వర్ధంతి సభను నిర్వహించారు. సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల తెలంగాణ రెసిడెన్షియల్ బ్రిడ్జ్ స్కూల్ హాస్టల్‌లో ఉంటున్న 82 మంది విద్యార్థులకు రగ్గులు, నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఆర్ జనరల్ మేనేజర్ వి.శ్రీనివాసరావు, డీజీఎం అమిత్‌కుమార్, ఐఆర్ హెడ్ సత్యంబాబు, మాయబ్రహ్మం, అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగమోహన్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, కమిటీ సభ్యులు గోపాల్, గోవర్ధన్, అధికార, గుర్తింపు కార్మిక సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ల కమిటీ సభ్యు లు, కార్మికులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్‌కాలనలోని ఆయన విగ్రహానికి కార్పొరేటర్ రోజాదేవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సంస్కర్త, దిగువ కులాల సామన హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళల విద్య కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానికులు భద్రయ్య, మధు, మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్‌గౌడ్, ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీంద్రరావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న భెల్ అధికారులు, కార్మికులు



ప్రభుత్వ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులకు రగ్గులను అందజేస్తున్న దృశ్యం

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



పడిపూజలో పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. గురువారం గచ్చిబౌలి ఖానామేట్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులతో కలిసి స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు రాధాకృష్ణయాదవ్, మహేష్‌యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్, యాదగిరి, నాగేష్, వెంకటేష్, అర్జున్, శశాంక్, నరేష్, అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.



ఓయూ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఓయూ టెక్నాలజీ కాలేజీలో సమస్యలను పరిష్కరించాలి

● ఓయూ పరిపాలన భవనం ముందు ఏబీవీపీ ధర్నా

తార్నాక, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఓయూ టెక్నాలజీ కాలేజీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. గురువారం ఓయూ పరిపాలన భవనం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెమిస్టర్ పరీక్షలు జరిగి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పరీక్షా ఫలితాలను విడుదల చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థినులకు హాస్టల్ భవనం ఒకచోట, భోజన వసతి మరో చోట ఉండటం వల్ల కిలోమీటరు దూరం నడిచి భోజనం చేయవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు పృథ్వీతేజ, సుమన్ శంకర్, హరిప్రసాద్, రాజు, శివశంకర్, శేఖర్, మహేష్, స్వాతి, పల్లవి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు యోగేశ్వరస్వామి దేవాలయంలో మహామృత్యుంజయ హోమం

భెల్‌కాలనీ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం.. మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ యోగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం మహామృత్యుంజయ హోమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకుడు వల్లంభట్ల రామదత్తు శర్మ తెలిపారు. యోగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి నిత్య అభిషేకాలతో పాటు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు జరుగుతాయని తెలిపారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమ మండపాల్లో 108 మంది దంపతులతో మహామృత్యుంజయ హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తునట్లు తెలిపారు. సాయంత్రం శ్రీ యోగీశ్వరీ సమేత యోగేశ్వర స్వామి దివ్య కల్యాణం జరుగుతుందని, భక్తులు కల్యాణ మహోత్సవం, విశేష పూజల్లో పాల్గొనాలని కోరారు.

లక్ష్మీ నరిసింహస్వామి దేవాలయంలో..

కార్తీక మాసం.. స్వాతి తిరునక్షత్రం సందర్భంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ అభిషేక లక్ష్మీనరిసింహస్వామి దేవాలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణహోత్సవం జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలిపారు. ఉదయం స్వామి వారి మూలవిగ్రహాలకు నిత్యపూజలు, అభిషేకాలు, విశేష ఫలపంచామృతాభిషేకం, యాగశాలలో శ్రీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం దివ్యకల్యాణం జరుగుతుందని, భక్తులు ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్టీసీ కాలనీ, శిల్పలేఅవుట్, గ్రేటర్ ఇన్‌ఫ్రా, బాలాజీనగర్, హెచ్ఎంటీ రోడ్డు నంబర్ 22లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



రాయదుర్గం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నాలాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గచ్చిబౌలి పోలీస్‌లు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని నాలాలో ఓ వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని నాలా నుంచి బయటకు తీశారు. మృతుడి వయస్సు సుమారు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందని, ప్రమాదవశాత్తు నాలాలో పడి మృతిచెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.